ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.05.2024 సమయం: 19:05 గంటలు

ముఖ్యాంశాలు

1. పౌరసత్వం సవరణ నిబంధనలు 2024 నోటిఫికేషన్ తర్వాత మొదటి దఫా పౌరసత్వ ధృవీకరణ పత్రాలు ఈరోజు జారీ చేయడం జరిగింది.
2. ఇరాన్ లోని చా బహార్ ఓడరేవు మధ్య ఆసియా ప్రాంతానికంతా ప్రయోజనం చేకూరుస్తుందని, దీనిని సంకుచిత దృక్పథంతో చూడవద్దని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.
3. పోలింగ్ అనంతర హింసను అరికట్టడంలో పరిపాలన యంత్రాంగ వైఫల్యానికి గల కారణాలను వివరించేందుకు భారత ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌లకు సమన్లు పంపింది.
4. రాజస్థాన్ లోని నీమ్ క థానా జిల్లాలో గనిలో నిన్న రాత్రి నుండి చిక్కుకున్న మొత్తం 15 మంది హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ సిబ్బందిని ఈరోజు బయటకు తీశారు.

## CAA CITIZENSHIP

పౌరసత్వ (సవరణ) నిబంధనలు 2024 నోటిఫికేషన్ తర్వాత మొదటి దఫా పౌరసత్వ ధృవీకరణ పత్రాలు ఈరోజు జారీ చేయడం జరిగింది. కేంద్రహోంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా కొంతమంది దరఖాస్తుదారులకు పౌరసత్వ ధ్రువీకరణ పత్రాలను న్యూఢిల్లీలో ఈరోజు అందజేశారు. పౌరసత్వ (సవరణ) నిబంధనల ప్రకారం 14 మంది దరఖాస్తుదారులకు పౌరసత్వం మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హోంశాఖ కార్యదర్శి దరఖాస్తుదారులను అభినందించి , 11 మార్చి 2024న నోటిఫై చేసిన పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2024, ముఖ్య అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. **(NSD)**

## JAISHANKAR - CHABAHAR

ఇరాన్ లోని చాబహార్ ఓడరేవు మధ్య ఆసియా ప్రాంతానికంతా ప్రయోజనం చేకూరుస్తుందని , దీనిని సంకుచిత దృక్పథంతో చూడవద్దని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చాబహార్ ఓడరేవుకు పెద్దపీట వేసినందుకు గతంలో అమెరికా కూడా కొనియాడిందని, న్యూఢిల్లీకి మధ్య ఆసియాతో వాణిజ్యాన్ని విస్తరించడంలో సహాయపడే ఈ వ్యూహాత్మక ఇరాన్ ఓడరేవు చాబహార్‌ను నిర్వహించడానికి భారత్ సోమవారం 10 సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేసిందని తెలిపారు. ఇరాన్‌తో ఏ దేశమైనా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తే ఆంక్షలు ఎదుర్కోవాల్సిన ప్రమాదం ఉందని అమెరికా ఇప్పటికే హెచ్చరించింది. కాగా ఈ ఓడరేవు ఆ దేశం సిస్తాన్-బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఉంది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోని చాబహార్ నౌకాశ్రయం , అంతర్జాతీయ ఉత్తర దక్షిణ రవాణా కారిడార్ ( INSTC)) రోడ్డు, రైలు మార్గాల ప్రాజెక్టులను ఉపయోగించి ఆఫ్ఘనిస్తాన్ , మధ్య ఆసియాకు చేరుకోవడానికి భారత రవాణా సరుకులకు మార్గాన్ని సుగమం చేస్తుంది. **(NSD)**

## EC - ANDHRA PRADESH

పోలింగ్ అనంతర హింసను అరికట్టడంలో పరిపాలన యంత్రాంగ వైఫల్యానికి గల కారణాలను వివరించేందుకు భారత ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌లకు సమన్లు పంపింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలను వ్యక్తిగతంగా వివరించేందుకు కమిషన్ వారిని రేపు న్యూఢిల్లీకి పిలిపించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి ఎన్నికల అనంతర హింసను పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం , అటువంటి హింస ఎట్టిపరిస్థితుల్లోనూ జరగకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి , డిజిపిలను ఆదేశించింది. ప్రజాస్వామ్యంలో హింసకు ఆస్కారం లేదని కమిషన్ పదే పదే హెచ్చరించినట్లు పేర్కొంది. **(NSD)**

## EVE PM-MAHA CAMPAIGN

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని దిండోరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి , బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ఈరోజు ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ , కోవిడ్ మహమ్మారి పరిస్థితిలో దేశం స్పందించిన తీరును ప్రపంచం మెచ్చుకున్నదని అన్నారు. ఈ ప్రాంతంలో అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడానికి నాసిక్‌లోని గ్రామాలలో 600 కంటే ఎక్కువ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనేక జన్ ఔషధి కేంద్రాలు నెలకొల్పినట్లు మోదీ ఉద్ఘాటించారు.**(NSD)**

## AMIT SHAH - WEST BENGAL

పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ ( PoJK)ని తిరిగి సాధించుకోవడానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వము కట్టుబడి ఉందని , ఈ విషయమై తమను పాకిస్తాన్ నిరోధించలేదని కేంద్ర హోంమంత్రి , బీజేపీ సీనియర్ నేత అమిత్ షా స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని

హుబ్లీలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ , పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ ప్రజలు, పాకిస్తాన్ నుండి విముక్తి కోసం నిరసనలు, డిమాండ్ చేస్తున్నారన్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటక కార్యకలాపాలు పెరగడంపై హోంమంత్రి మాట్లాడుతూ , రెండు కోట్ల మంది పర్యాటకులు కాశ్మీర్‌కు వచ్చి కొత్త రికార్డు సృష్టించారన్నారు. ఆర్టికల్ 370 రద్దు గురించి అమిత్ షా మాట్లాడుతూ.. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ , కాంగ్రెస్, సిండికేట్ ఆర్టికల్ 370ని తొలగించవద్దని తమ ప్రభుత్వాన్ని అడిగేవారని ఆయన అన్నారు. **(NSD)**

## RAHUL GANDHI-ODISHA

ఒడిశాలో, మూడు ప్రధాన రాజకీయ పార్టీలు , కాంగ్రెస్, బిజెపి, బిజెడి, రాష్ట్రంలో జరగబోయే లోక్‌సభ, శాసనసభ ఎన్నికల కోసం తమ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశాయి. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఈరోజు బలంగీర్‌లో బైక్ ర్యాలీలో పాల్గొని ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కేంద్రంలో INDI కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని , రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశంలో రాజ్యాంగమే ఉండదని, ప్రజలను ఆయన హెచ్చరించారు. **(NSD)**

## SISODIA CUSTODY

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో ఆ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా న్యాయ నిర్బంధాన్ని ఢిల్లీ న్యాయస్థానం ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించింది. సిసోడియాను నిందితుల్లో ఒకరిగా పేర్కొంటూ కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) కేసు నమోదు చేసింది. ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా సిసోడియా కస్టడీని పొడిగించారు. జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో సిసోడియా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయస్థానంకు

హాజరయ్యారు. కాగా ఆమ్ ఆద్మీ పార్టీ నేత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై న్యాయస్థానం నిన్న తీర్పును రిజర్వ్ చేసింది. **(NSD)**

## RAJASTHAN MINE RESCUE

రాజస్థాన్ లోని నీమ్ క థానా జిల్లాలోని గనిలో నిన్న రాత్రి నుండి చిక్కుకున్న మొత్తం 15 మంది హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ సిబ్బందిని ఈరోజు బయటకు తీశారు. వారిలో ఒకరు చనిపోయినట్లుగా భావిస్తున్నారు. బయటకు తీసుకువచ్చిన 14 మందిని చికిత్స కోసం జైపూర్‌లోని ఎస్ఎంఎస్ ఆసుపత్రికి పంపామని , చనిపోయాడని భావిస్తున్న ఒకరిని పరీక్షల కోసం కంపెనీ ఆసుపత్రికి తరలించామని నీమ్ కా థానా కలెక్టర్ శరద్ మెహ్రా తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థకు చెందిన 15 మంది సిబ్బంది గత రాత్రి గనిలో చిక్కుకుపోయారు , సిబ్బందిని తీసుకెళ్లడానికి ఉపయోగించే జట్టి (కేజ్) , తాడు తెగిపోవడంతో కిందపడిపోగా. సిబ్బంది కోలిహాన్ గని వద్ద 577 మీటర్ల లోతులో చిక్కుకుపోయారు. అనేక అంబులెన్స్ లు , వైద్య బృందాలతో రాత్రంతా రక్షణ సహాయ చర్యలు జరిగాయి. **(NSD)**

### KISHNREDDY

తెలంగాణలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీకి రెండంకెల స్థానాలు దక్కుతాయని బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ మళ్లీ ప్రధానమంత్రి కావాలన్న ఆకాంక్ష తెలంగాణ గ్రామాల్లో స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ కొత్త హామీలిచ్చి , పాత హామీల గురించి మాట్లాడలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్డీయే కూటమి విజయం ఖాయమని , దేశవ్యాప్తంగా ఎన్డీయేకు 400 సీట్లు తథ్యమని కిషన్ రెడ్డి వివరించారు.**(EDITOR)**

## INDIA - ANIL KALE

గాజాలోని ఐక్యరాజ్య సమితి రక్షణ భద్రతా శాఖ ( DSS) లో పనిచేస్తున్న భద్రతా సమన్వయ అధికారి కల్నల్ వైభవ్ అనిల్ కాలే మృతి పట్ల మనదేశం సంతాపం వ్యక్తం చేసింది. న్యూయార్క్ లోని ఐక్యరాజ్యసమితికి చెందిన భారత శాశ్వత యంత్రాంగం , టెల్ అవీవ్ రమల్లాలోని భారతీయ యంత్రాంగ అధికారులు మృత దేహాన్ని స్వదేశానికి రప్పించడానికి అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తున్నాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఘటనపై విచారణకు సంబంధించి సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కాగా కల్నల్ వైభవ్ అనిల్ కాలే సోమవారం గాజాలో ప్రాణాలు కోల్పోయారు. **(NSD)**

## SC NEWSCLICK

న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రిమాండ్ కాపీని అందించలేదనే కారణంతో న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం ఈరోజు ఆయన అరెస్టును రద్దు చేసింది. ట్రయల్ కోర్టు ప్రబీర్ పుర్కాయస్థకు బెయిల్ షరతులు విధించనుంది. కాగా ,న్యూస్‌క్లిక్, చైనాకి అనుకూలంగా ప్రచారం చేసే నెట్‌వర్క్ నుండి నిధులు పొందిందని న్యూయార్క్ టైమ్స్ దర్యాప్తు ఆరోపించిన కొద్ది రోజుల తర్వాత , ఉగ్రవాద నిరోధక చట్టం , చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం UAPA కింద గత ఏడాది అక్టోబర్ 3వ తేదిన పుర్కాయస్థను అరెస్టు చేశారు. **(NSD)**

## SRI LANKA-INDIA

శ్రీలంకలో ఆయుధాల తయారీ కేంద్రంను ఏర్పాటు చేసేందుకు ఆ దేశం భారత్‌తో చర్చలు జరుపుతోంది. శ్రీలంక సైన్యం ఇప్పటికే ఆయుధాల తయారీలో నిమగ్నమై ఉందని , అయితే

అది ఆశించిన స్థాయిలో లేదని శ్రీలంక  రక్షణ మంత్రి ప్రేమిత బండార తెన్నకోన్ అన్నారు. ఈరోజు మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన  , గత రెండు దశాబ్దాలుగా భారత రక్షణ తయారీ విభాగం అభివృద్ధి చెందిందని   ,  భారతదేశ నమూనా నుండి తమ దేశం చాలా స్వీకరించగలదని అన్నారు. చిన్న ఆయుధాల తయారీ కేంద్రాన్ని  ఏర్పాటు చేసేందుకు భారత్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని శ్రీలంక రక్షణ మంత్రి పేర్కొన్నారు. **(NSD)**

## CHHATTISGARH-MAOISTS

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఓ పోలీసు ఇన్‌స్పెక్టర్ వాహనంపై మావోయిస్టులు ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ ఘటనలో వాహనం బాగా దెబ్బతింది     ,  అయితే వాహనంలో కూర్చున్న పోలీస్ ఇన్‌స్పెక్టర్  ,  కానిస్టేబుల్ పూర్తిగా సురక్షితంగా ఉన్నారు. అధికారులు అందించిన సమాచారం ప్రకారం బీజాపూర్ జిల్లా ఫర్సెగఢ్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఆకాష్ మసీహ్ వాహనంలో బీజాపూర్ జిల్లా కేంద్రానికి వెళ్తుండగా. సోమన్‌పల్లి-రాణిబోడ్లి మధ్య గన్నం కల్వర్టు సమీపంలో నక్సలైట్లు ఈ పేలుడుకు పాల్పడ్డారు. **(NSD)**

**EVE PM-MAHA CAMPAIGN :** Campaigning for the fifth, sixth and seventh phases of Lok Sabha elections has intensified. Prime Minister and senior BJP leader Narendra Modi will campaign in Maharashtra today. Mr Modi will address election rallies in Dindori and Kalyan. He will also hold a roadshow in Mumbai this evening. Prime Minister and senior Bharatiya Janata Party leader Narendra Modi will address a campaign rally in the tribal dominated Dindori district of Maharashtra. In Dindori, Prime Minister will be canvassing in favour of Union Minister and BJP candidate Dr. Bharati Pravin Pawar who is contesting against NCP(SP) candidate Bhaskar Bhagare. Later he will address a rally in Kalyan Lok Sabha constituency where chief minister Eknath Shinde’s son and two term MP Shrikant Shinde is contesting. In the evening, Shri Modi will hold a roadshow in Mumbai. Chief minister Eknath Shinde, deputy CMs Devendra Fadnavis and Ajit Pawar and city BJP chief Ashish Shelar will accompany him in the roadshow. It is likely that Shri Modi will hold another rally in Mumbai on Friday**. (NSD)**

**SISODIA CUSTODY :**A Delhi Court today extended the judicial custody of former Deputy Chief Minister Manish Sisodia till 30th of this month in connection with excise policy scam. The case was registered by the Central Bureau of investigation (CBI) naming Sisodia as one of the accused. Special Judge Kaveri Baweja extended Sisodia's custody. Sisodia appeared before the court through video conference on the expiry of his judicial custody. The Court had yesterday reserved judgment in the bail pleas filed by the Aam Aadmi Party leader. **(NSD)**

**SC NEWSCLICK**